A1TV NEWS


# ఆంధ్ర ప్రగతి

తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 70 ఆదివారం - సెప్టెంబర్ 10 2023 పేజీలు 4. వేల :4 /

# నంద్యాలలో చంద్రబాబు అరెస్ట్ ..

## విజయవాడకు తరలింపు





%ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 9: నంద్యాలలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును సీఐడీ పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్టుకు సంబంధించిన పేపర్లను సీఐడీ పోలీసులు చంద్రబాబుకు, లాయర్లకు ఇచ్చారు.నంద్యాల పట్టణంలో సాయంత్రం రాజ్ థియేటర్ సర్కిల్లో శుక్రవారం నాడు బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో మాజీ సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొని, వైసిపి ప్రభుత్వం పై నిప్పులు చెరిగారు. అనంతరం నంద్యాల పట్టణ శివారులోని ఎల్కేఆర్ ఫంక్షన్ వద్ద ఏర్పాటుచేసిన ప్రదేశంలో చంద్రబాబు నాయుడు రాత్రి నిద్రించారు. అయితే అర్ధరాత్రి శుక్రవారం 12 గంటల నుండి పోలీసు బలగాలు తో కూడిన వ్యాన్లు ఒక్కొక్కటిగా ఎల్ కె ఆర్ ఫంక్షన్ వద్దకు చేరుకున్నాయి. నంద్యాల జిల్లా ఎస్పీ కె రఘువీర్ రెడ్డి , డీఎస్పీ మహేశ్వర్ రెడ్డి తో పాటు దాదాపు 500 మంది పోలీసులు, సిఆర్పిఎఫ్ బెటాలియన్లు ఆర్కే ఫంక్షన్ హాల్ను పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకొని చంద్రబాబును అరెస్ట్ చేయడం కోసం హైడ్రామా చేశారు. అనంతరం ఉదయం ఆరు గంటలకు మాజీ సీఎం చంద్రబాబు తన కాన్వాయ్ నుండి బయటికి వచ్చి సిఐడి అధికారులతో మాట్లాడారు. నేను ఏ నేరం చేయకుండా, ఎఫ్ఐఆర్లో నా పేరు లేకుండా నన్ను ఇలా అరెస్టు చేస్తారంటూ చంద్రబాబు సిఐడి అధికారులను ప్రశ్నించారు?

అనంతరం తెలుగు దేశానికి చెందిన న్యాయవాదులు సిఐడి అధికారులతో చర్చలు జరిపారు. చివరికి చంద్రబాబును అరెస్టు చేయడం ఖాయం అంటూ సిఐడి అధికారులు తెలిపారు. అనంతరం టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని అనేక ఉద్రిక్తతలమధ్య సీఐడీ పోలీసులు చంద్రబాబును అరెస్ట్ చేశారు. శుక్రవారం అర్ధరాత్రి నంద్యాలలో ఆయనను అరెస్ట్ చేసి విజయవాడకు తీసుకొని వెళ్లారు. స్కిల్ స్కామ్ లో చంద్రబాబున సీఐడీ పోలీసులు అరెస్ట్ చేశారు. దీనిమీద చంద్రబాబు నాయుడు అభ్యంతరం వ్యక్తం చేశారు. స్కిల్ స్కామ్ కేసులో నన్నెలా అరెస్ట్ చేస్తారు అని ప్రశ్నించారు. ఎఫ్ఐఆర్ చేయలేదు,నోటీసులు ఇవ్వలేదు.. ఏదో జరిగిందని కేసు పెడుతున్నారు అని తనను అరెస్ట్ చేయడానికి వచ్చిన అధికారులతో ఆయన అన్నారు. మీకూ, నాకు రాజ్యాంగమే ఆధారం..ఆధారాలు లేకుండా ఎలా అరెస్ట్ చేస్తారు%`ా%ఆధారాలు ఉంటే ఉరి తీయండి..స్కిల్ స్కామ్ కేసులో నా పేరు ఎందుకు ఉంది%`ా%అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. రిమాండ్ రిపోర్ట్ ఇవ్వమని అడిగారు. కానీ ముందే రిమాండ్ రిపోర్ట్ ఇవ్వడం కుదరదని అధికారులు తెలిపారు. విజయవాడ వెళ్లే లోపు రిమాండ్ రిపోర్ట్ ఇస్తామని చెప్పారు. రిమాండ్ రిపోర్టులో అన్ని విషయాలు ఉన్నాయని పోలీసులు తెలిపారు. స్కిల్ స్కామ్ కేసులో చంద్రబాబు పాత్ర ఉందని హైకోర్టుకు చెప్పామని వారు తెలిపారు.దర్యాప్తు అధికారి రాకుండా ఇన్వెస్టిగేటివ్ ఆఫీసర్ ఎలా అరెస్ట్ చేస్తారని చంద్రబాబు లాయర్లు ప్రశ్నించారు. అరెస్టుకు సంబంధించిన పేపర్లను సీఐడీ పోలీసులు చంద్రబాబుకు, లాయర్లకు ఇచ్చారు.






### అపనమ్మకానికి ముగింపు పలుకుదాం..

# కలసినడుద్దాం




జీ20 సదస్సు వేదికపై భారత ప్రధాని నరేంద్ర మోదీ కీలక ప్రసంగం చేశారు. కరోనా తర్వాత ప్రపంచంలో అపనమ్మకం పెరిగిపోయిందంటూ.. దురదృష్టవశాత్తూ యుద్ధం (రష్యా-ఉక్రెయిన్) దీన్ని మరింత తీవ్రతరం చేసిందన్నారు. నమ్మకం, విశ్వాసంతో కలసి ప్రపంచ మేలు కోసం పనిచేద్దామని పిలుపునిచ్చారు. పాత కాలం నాటి సమస్యలకు పరిష్కారం చూపాల్సిన సమయంలో మనమంతా ఉన్నామంటూ, మానవతా దృక్పథంతో మన బాధ్యతలను నిర్వహించాల్సి ఉందన్నారు. ప్రపంచానికి 21వ శతాబ్దంలో కొత్త మార్గాన్ని చూపాల్సి ఉందన్నారు. “మనమంతా ఒకటి గుర్తు పెట్టుకోవాలి. కరోనా వంటి మహమ్మారిని ఓడించినప్పుడు ఈ విశ్వాసలేమి సవాలును కూడా మనం అధిగమించగలం” అని ప్రధాని పేర్కొన్నారు.‘సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా ప్రయాస్’ అనే భారత నినాదాన్ని ప్రధాని మోదీ ప్రస్తావించారు. జీ20కి భారత్ నాయకత్వం చేరికకు చిహ్నంగా మారినట్టు పేర్కొన్నారు. ఇంటా, బయటా అందరితో కలసి అన్న దానికి సబ్ కా సాత్ ను ప్రస్తావించారు. “ఇది ప్రజల జీ20 సదస్సు. 60కు పైగా పట్టణాల్లో 200కు పైగా కార్యక్రమాలు చేపట్టాం. ప్రపంచానికి మంచి చేసేందుకు మనమంతా కలసి పనిచేద్దాం” అని ప్రధాని పిలుపునిచ్చారు.

## చంద్రబాబు అరెస్ట్‌పై స్పందించిన ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్.

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 09: టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్ట్‌పై ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు.మాట వరసకైనా సమాచారం ఇవ్వకపోవడంపై గవర్నర్ అసంతృప్తిగా ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబును అరెస్ట్ చేసేందుకు గవర్నర్‌ని గానీ, గవర్నర్ కార్యాలయంలో గానీ సీఐడీ అధికారులు సంప్రదించలేదు. మాజీ ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబును అరెస్టు చేయాలంటే అవినీతి నిరోధక చట్టం కింద గవర్నర్ అనుమతి తప్పనిసరి. 2018లో చేసిన చట్ట సవరణ తర్వాత గవర్నర్ అనుమతి తీసుకోవాల్సిందే.కానీ, ప్రస్తుత గవర్నర్, 2021లో కేసు



నమోదు చేసినప్పుడు ఉన్న గవర్నర్ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోలేదని సమాచారం.ఈ రోజు చంద్రబాబును అరెస్టు చేసిన వ్యవహారం కూడా గవర్నర్‌కు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.మీడియాలో వచ్చిన వార్తల ద్వారానే గవర్నర్ తెలుసుకున్నారని వర్గాలు పేర్కొన్నాయి.

### నా తండ్రిని చూడటానికి వెళ్లొద్దా..

# అడ్డుకునే హక్కు ఎవరిచ్చారు?

ఆంధ్ర ప్రగతి తూర్పుగోదావరి సెప్టెంబర్ 9: నారా లోకేష్ పాదయాత్ర ప్రస్తుతం కోనసీమ జిల్లా రాజోలు మండలంలో పొదలాడలో కొనసాగుతుంది. అయితే చంద్రబాబు అరెస్ట్ వార్త తెలుసుకున్న లోకేష్ పొదలాడ యువగళం క్యాంప్ సైట్ నుంచి విజయవాడ బయలుదేరేందుకు సిద్ధమయ్యారు.

తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును నంద్యాల పోలీసులు శనివారం తెల్లవారుజామున అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆయనను నంద్యాల నుంచి విజయవాడకు తరలిస్తున్నారు. ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ స్కామ్‌లో చంద్రబాబును అరెస్ట్ చేస్తున్నట్లు డీఐజీ రఘురామిరెడ్డి తెలిపారు. అయితే ఈ పరిణామాలపై టీడీపీ శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. మరోవైపు పలువురు రాష్ట్రంలోని టీడీపీ నేతలను పోలీసులు హౌస్ అరెస్ట్ చేస్తున్నారు.

ప్రస్తుతం నారా లోకేష్ పాదయాత్ర కోనసీమ జిల్లా రాజోలు మండలంలో పొదలాడలో కొనసాగుతుంది. అయితే చంద్రబాబు అరెస్ట్ వార్త తెలుసుకున్న లోకేష్ పొదలాడ యువగళం క్యాంప్ సైట్ నుంచి విజయవాడ బయలుదేరేందుకు సిద్ధమయ్యారు. అయితే లోకేష్ అక్కడి నుంచి వెళ్లకుండా పోలీసులు ఆయనను అడ్డుకున్నారు. దీంతో లోకేష్ పోలీసులతో వాగ్వాదానికి దిగారు. నేల మీదే బైఠాయించి నిరసన తెలిపారు.

జగన్ లండన్‌కు వెళ్లి.. పోలీసులను తమ మీదకు వదిలారని విమర్శించారు. చంద్రబాబు పేరు ఎఫ్ఐఆర్‌లో లేకపోయిన అరెస్ట్ చేయడం దారుణం అని అన్నారు. తండ్రిని చూసేందుకు కొడుకు వెళ్తుంటే అడ్డుకోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. తన వెంట నాయకులు ఎవరూ రావడం లేదని.. కుటుంబ సభ్యుడిగా తాను ఒక్కడినే వెళ్తున్నానని చెప్పారు. తనను అడ్డుకునే హక్కు ఎవరిచ్చారని పోలీసులను ప్రశ్నించారు. చంద్రబాబు వద్దకు వెళ్లకుండా తన తల్లిని, భార్యను కూడా ఆపుతారా? అని ప్రశ్నలు సంధించారు. చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా లోకేష్ నేలపై కూర్చొని నిరసన వ్యక్తం చేస్తున్నారు. అయితే పోలీసులు బస్సులోకి వెళ్లాలని సూచించగా.. లోకేష్ రాజ్యాంగంలోని నిబంధనలను చదివి వినిపించారు. ఈ క్రమంలోనే పొదలాడ యువగళం క్యాంప్ సైట్ వద్ద తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మరోవైపు ఆ ప్రాంతంలో భారీగా పోలీసులు మోహరించారు



# జగన్ పాలకుడు కాదు కక్ష్యదారుడు

-చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు దుర్మార్గం. -జగన్ పాలకుడు కాదు కక్ష్య దారుడు

-జగన్ సీఎం అయ్యాక అన్నం తినటం మానేసి కోర్టుల చేత చివాట్లు తింటున్నారు

-హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ

ఆంధ్ర ప్రగతి హిందూపురం సెప్టెంబర్ 09:
ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలి ప్రతిపక్షనేతలపై కక్ష్యసాధింపులకు పాల్పడే ముఖ్యమంత్రి ఉండటం రాష్ట్ర ప్రజల దౌర్భాగ్యం. నేను 16 నెలలు జైల్లో ఉన్నాను, చంద్రబాబు నాయుడుని 16 నిమిషాలైన జైల్లో పెట్టాలన్నదే తన జీవిత లక్ష్యమన్నట్టు జగన్ కక్ష్యసాధిస్తున్నారు. స్కిల్ డెవలప్ మెంట్ కేసులో ఎలాంటి ఆధారాలు లేకుండా చంద్రబాబు నాయుడిని ఏ చట్టం ప్రకారం అరెస్ట్ చేశారు? స్కిల్ డెవలప్ మెంట్ పెద్ద కుంభకోణమని ప్రచారం తప్ప ఇందులో ఎలాంటి వాస్తవం లేదు. ఇది కావాలని రాజకీయ కక్ష్యతో చేస్తున్న కుట్ర. 19.12.2021 లో ఎఫ్ ఐఆర్ నమోదైంది, నిజంగా అవినీతి జరిగి ఉంటే ఇంతవరకు ఎందుకు చార్జ్ సీటు చేయలేదు? డిజైన్ టెక్ సంస్థ అకౌంట్ లు ఫ్రీజ్ చేసి నిధులు స్తంభింబచేసినపుడు కోర్టు మీకు చివాట్లు పెట్టి ఆ డబ్బు నేరానికి సంబందించింది కాదని ఆదేశాలు ఇచ్చిన మాట వాస్తవం కాదా? 2.13 లక్షల విద్యార్దులకు శిక్షణ ఇచ్చి 72 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చారని, దీనిని కుంభకోణం అని ఏ విధంగా అంటారని స్వయంగా హై కోర్టు చెప్పలేదా? మళ్లీ తప్పల మీద తప్పుల చేసి కోర్టుల చేత ఎందుకు తిట్లు తింటారు. జగన్ సీఎం అయ్యాక అన్నం తినటం మానేసి కోర్టుల చేత చివాట్లు తింటున్నారు. ఎలాంటి అవినీతి లేని కేసులో రాజకీయ కుట్రతోనే చంద్రబాబు నాయుడిని అరెస్ట్ చేశారు? ఇలాంటి అక్రమ అరెస్టులకు భయపడేది లేదు, దీనిపై



న్యాయపోరాటం చేస్తాం..ప్రజా క్షేత్రంలో తేల్చుకుంటాం.




# చంద్రబాబు నాయుడు అరెస్టు అప్రజాస్వామికము.

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 09:
నంద్యాల సిపిఎం పార్టీ ఆఫీస్ నందు జరపడం జరిగింది. ఈ ప్రెస్ మీట్ ను ఉద్దేశించి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని తెల్లవారుజామున నంద్యాలలో ఆయన బస చేసినటువంటి ప్రాంతంలో వందలాది మంది పోలీసులు వచ్చి భయభ్రాంతులను గురి చేస్తూ అప్రజా స్వామికంగా ఆయనను అరెస్ట్ చేయడాన్ని సిపిఎం పార్టీ నంద్యాల జిల్లా కమిటీగా ఖండిస్తున్నాము. సీమెన్స్ కంపెనీ వారి ఆధ్వర్యంలో నడిచే స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో రాష్ట్ర ప్రభుత్వ వాటా కింద జమ కావలసిన నిధులు పై అవకతవకలు పై విచారణ జరిపించిన తర్వాత చర్యలు తీసుకోవాలి. కానీ ఎటువంటి ఆధారాలు లేకుండా కనీసం ఎఫ్ఐఆర్ కూడా చూపించకుండా భయభ్రాంతులను గురి చేస్తూ అరెస్ట్ చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నాము. ప్రజలు ప్రజాతంత్ర వాదులు దీన్ని ఖండించాలని కోరుతున్నాము. అలాగే తెలుగుదేశం పార్టీ నాయకులను కూడా గృహనిర్బంధాలు చేస్తూ అక్రమ అరెస్టులు చేస్తూ స్టేషన్లో అరెస్టు చేసి ఉంచడాని కూడా ఖండిస్తూ వెంటనే వారిని విడుదల చేయాలని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును విడుదల చేసి వచ్చిన ఆరోపణల పైన విచారణ జరిపించాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీగా కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి పుల్లా నరసింహులు, కార్యదర్శి వర్గ సభ్యులు డీ లక్ష్మణ్ ,వెంకట లింగం, నాయకులు శివ ,ఓ లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# పట్టాలు తీసుకున్న ప్రతి ఒక్కరూ గృహాలు నిర్మించుకోవాలి.

-పిల్లలను బాగా చదివించుకోండి -జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి

ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 9:
నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పథకం కింద పట్టాలు పొందిన ప్రతి ఒక్కరు గృహాలు నిర్మించుకుని సొంత ఇంటి కల నెరవేర్చుకోవాలని జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి లబ్ధిదారులను సూచించారు. శనివారం కలెక్టరేట్లోని వైయస్సార్ సెంటినరీ హాలులో పేదలందరికీ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానందరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నిసా, రాష్ట్ర హస్త కళల డైరెక్టర్ సునీత అమృతరాజ్ తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల సొంత ఇంటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అర్హులైన పేదలందరికీ ఇళ్ల పట్టాలను పంపిణీ చేస్తోందన్నారు. ఇందులో భాగంగా నంద్యాల పట్టణంలోని నూనెపల్లి హరిజనవాడ, విజయపురి కాలనీ, మూలసాగరం, షాదిక్ నగర్ తదితర ప్రాంతాల్లోని అర్హులైన 255 మంది నిరుపేదలకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. పట్టాలు పొందిన ప్రతి ఒక్కరూ గృహాలు నిర్మించుకొని తన సొంత ఇంటి కల సాకారం చేసుకోవాలన్నారు. దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న బొమ్మల సత్రం నుండి నూనెపల్లె వరకు రోడ్డుకిరు వైపులా ఉన్న పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ సంబంధించిన పనులను వేగంగా పూర్తి చేసి పంపిణీ చేస్తున్నామన్నారు. ఇళ్ల నిర్మాణాలను వెంటనే ప్రారంభించి ఏవైనా సమస్యలు తలెత్తితే గృహ నిర్మాణ శాఖ, మున్సిపల్ అధికారులను సంప్రదించి పూర్తి చేసుకోవాలని ఆయన



సూచించారు. కొత్త ఇంటి నిర్మించుకొని కొత్త జీవితం ప్రారంభించాలని... అలాగే పిల్లలందరినీ బాగా చదివించి పేదరికం నుండి బయట పడాలని కోరారు. ప్రభుత్వ ప్రవేశపెట్టిన నాడు నేడు, అమ్మబడి తదితర సంక్షేమ కార్యక్రమాల ఫలాల లబ్ధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నంద్యాల జిల్లా అయిన తర్వాత వేగంగా అభివృద్ధి చెందుతోందని కొత్త కొత్త పరిశ్రమలు కూడా జిల్లాలో నెలకొల్పడానికి పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారని జెసి వివరించారు
నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజల నిరంతర సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు పరస్తోందన్నారు. ఇందులో భాగంగానే అర్హులైన ప్రతి పేదవాని సొంత ఇంటి కల నెరవేర్చాలన్న ప్రధాన ఉద్దేశంతోనే ఇంటిపట్టాతో పాటు గృహాన్ని కూడా నిర్మించి ఇస్తోందన్నారు. పట్టాలు పొందిన ప్రతి ఒక్కరూ ఇల్లు నిర్మించుకోవడంతో పాటు పిల్లలను కూడా బాగా చదివించి ఉన్నత స్థాయిలో జీవించాలని ఆకాంక్షించారు.
స్థానిక ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో పేదలందరికీ ఇళ్ల పట్టాల పంపిణీ చేయడంతో పాటు నివసించే కాలనీకి జగనన్న కాలనీ నామకరణం చేస్తున్నామన్నారు. పేదలు నిర్మించుకునే ప్రతి ఇంటికి ప్రభుత్వము 1,80,000 రూపాయలు ఉచితంగా అందజేస్తుందన్నారు. అలాగే కాలనీలో త్రాగునీటి వసతి, డ్రైనేజీ కాలువలు, రోడ్లు తదితర మౌలిక సదుపాయాలు అన్నిటిని సమకూరుస్తున్నామన్నారు. పొదుపు లక్ష్మి సభ్యులు ఉంటే వారికి కూడా అదనంగా మరో 35,000 రూపాయల రుణం అందించేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం అర్హులైన లబ్ధిదారులకు ఇంటి పట్టాలను మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల మున్సిపల్ కమిషనర్ రవిచంద్ర రెడ్డి, రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాసులు ఇతర అధికారులు పాల్గొన్నారు

# వైసిపి పార్టీ అహంకార దాష్టీకమే ప్రతిపక్ష నేత టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టు.

-జెఎస్పి తాలుకా నాయకులు బి సి నాగరాజు.

ఆంధ్ర ప్రగతి ఎమ్మిగనూరు సెప్టెంబర్ 09:
శనివారం ఎమ్మిగనూరు పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో జనసేన పార్టీ తాలుకా నాయకులు బి సి నాగరాజు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ నేడు ఈ అధికారిక రాష్ట్ర ప్రజా వైసీపీ ప్రభుత్వం అధికార మదంతో, అహంకార పూరిత ధోరణితో తమ అసమర్ధ వైఫల్య పరిపాలను కప్పిపుచ్చుకునేందుకు, ప్రజల దృష్టి మళ్లించడానికి సరైన ఆధారాలు లేకుండా, రాత్రికి రాత్రే ప్రతిపక్ష నేత టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టుకు రంగం సిద్ధమైందని, దీని వెనుక వైసిపి ప్రభుత్వ వైఫల్య పాలనను ఎండగట్టగలిగే, ప్రశ్నించే ప్రతిపక్ష పార్టీల గొంతునొక్కె పెద్ద కుట్ర దాగి ఉందని పేర్కొన్నారు, ఇదే విషయాన్ని మా జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ గారు ఖండించారని తెలిపారు, ఇలాంటి బెదిరింపులకు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు బయపడరని పేర్కొన్నారు.



# ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు అరెస్ట్ ను తీవ్రంగా వ్యతిరేకించిన ఎస్ డి పి ఐ.




ఆంధ్రప్రదేశ్ నంద్యాల సెప్టెంబర్ 09:
ఏ ప్రభుత్వం అధికారంలో వచ్చినా కూడా ప్రజల పక్షాన నిలబడి ప్రశ్నించే ప్రతిపక్ష నాయకులను, ప్రతిపక్ష పార్టీలను అనగదొక్కడమే పనై పోయింది.
ఎస్ డి పి ఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఫాజిల్ దేశాయ్ మాట్లాడుతూ గతంలో కూడ టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డి అరెస్ట్ కావడం ఇప్పుడు వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు అరెస్టు కావడం ఇది ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం, రాజ్యాంగ విలువల కు వ్యతిరేకం వెంటనే చంద్రబాబు నాయుడు ను విడుదల చేయాలని డిమాండ్ చేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా ప్రెసిడెంట్ మహబూబ్ బాషా , జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ కలాం మరియు మీడియా ఇంచార్జ్ నూరుల్ల పాల్గొన్నారు.

# చంద్రబాబు అరెస్టు దుర్మార్గమైన చర్య.

## - మాజీ ఎమ్మెల్యే భూమా

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 09:
మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అరెస్టు అన్యాయం, అక్రమమని నంద్యాల టిడిపి ఇంఛార్జి మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మనందరెడ్డి పేర్కొన్నారు. నంద్యాల పట్టణంలోని బాలాజీ కాంప్లెక్స్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఆయాన ధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో టిడిపి జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ గౌడ్, టిడిపి రాష్ట్ర మైనార్టీ అధ్యక్షులు మౌలానా ముస్తాక్ అహ్మద్, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ తదితర నాయకులు పాల్గొన్నారు. దాదాపుగా గంటపాటు రోడ్డుపై బైఠాయించి చంద్రబాబు అరెస్టును ఖండించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ కేవలం తెలుగుదేశం పార్టీకి ప్రజల్లో ఆదరణ పెరుగుతుందని సిఎం జగన్ చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి నాయకులపై దాడులు చేయడం, తప్పుడు కేసులు నమోదు చేయడం పరిపాటిగా మారిందని ఆయన ఆరోపించారు. చంద్రబాబుకు ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను చూసి వైకాపా నాయకులు, సీఎం జగన్ తట్టుకోలేకపోతున్నారని పేర్కొన్నారు. చంద్రబాబు పర్యటనలతో జగన్ కు కంటిమీద కునుకు కరువైందన్నారు. చంద్రబాబు వంటి సీనియర్ నాయకుడిని అర్ధరాత్రి వచ్చి అరెస్టు చేయడంపై పోలీసులు అత్యుత్సాహం చూపడం విడ్డూరంగా ఉందన్నారు. 14 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి ఎక్కడికైనా పారిపోతాడా.. దొంగల్లా వచ్చి పోలీసులు అరెస్ట్ చేయడం ఏమిటని నిలదీశారు. తాను తప్పు చేస్తే బహిరంగంగా ఉరి తీయండి అన్న చంద్రబాబుకు ఇంకా నిజాయితీని నిరూపించుకోవాల్సిన అవసరం ఉందా అని ప్రశ్నించారు. పోలీసులు, ప్రభుత్వం అత్యుత్సాహం చూపిస్తున్నారని, రానున్న రోజుల్లో వాళ్లు తప్పక మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు చంద్రబాబుకు అండగా ఉండాలని, భయభ్రాంతులకు గురి చేస్తే ఇక్కడ భయపడడానికి ఎవరు సిద్ధంగా లేరని, రాష్ట్రం బాగుపడాలంటే చంద్రబాబును గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర , జిల్లా నాయకులు , అనుబంధ సంఘాల నాయకులు , కౌన్సిలర్ , మాజీ కౌన్సిలర్లు , టిడిపి వార్డు ఇన్చార్జీలు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# తప్పు చేసిన వారికి కర్మ తప్పదు.

## - -ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి, ఎంపీ పోచాబ్రహ్మానందరెడ్డి

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 09:
దేవుడు ఉన్నాడని, అన్నీ చూస్తున్నాడని, తప్పు చేసిన వారికి కర్మ తప్పదని, చంద్రబాబుకు తగిన శాస్తి జరిగిందని, చట్టం ఎవ్వరినీ ఉపేక్షించదని, చట్టం దృ ష్టిలో అందరికి ఒకే న్యాయం ఉంటుందని ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి పేర్కొన్నారు. చంద్రబాబుకు, తెలుగు దేశం పార్టీకి ఇక కౌంట్ డౌన్ మొదలైందని ఎంపీ అన్నారు. 371 కోట్ల స్కిల్ డెవలప్మెంట్ స్కాంలో మాజీ మంత్రి చంద్రబాబునాయుడిని శనివారం నంద్యాలలో అరెస్ట్ చేసిన సంఘటనపై నంద్యాల ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి స్థానిక వైఎస్సార్సీపీ కార్యాలయంలో ఎంపీ పోచాబ్రహ్మానందరెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి మాట్లాడుతూ..... చంద్రబాబునాయుడు తాను నీతిపరునని, నిప్పునని చెప్పు కుంటూ ప్రజాధనాన్ని స్వాహా చేస్తే ఈ నిప్పునాయున్ని దేవుడు చూస్తూ ఊరుకోడని, తగిన శాస్త్రి జరిపిస్తాడని పేర్కొన్నారు. స్కిల్ డెవలప్మెంట్ స్కాంలో 371 కోట్ల రూపాయలను హవాలా పేరుతో 70 షెల్ కంపెనీలను సృష్టించి ప్రజాధనాన్ని దారిమల్లించారని తెలిపారు. ఈ కేసులో అంతర్జాతీయ కంపెనీ సీమెన్స్ తమ కంపెనీకి స్కిల్ డెవలప్మెంట్ నిధులకు ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేసిందన్నారు. అన్యాయంగా ఎవరినీ ఎవరు ఇరికించరని, చట్టం తన పనితాను చేసుకుపోతుందని, అన్ని ఆధారలతో సీఐడీ అధికారులు చట్టపరిధిలోనే చంద్రబాబును నంద్యాలలో అరెస్ట్ చేశారని చెప్పారు. 14 సంవత్సరాల సీఎంగా, 45 సంవత్సరాల రాజకీయ అనుభవం ఉందని చెప్పుకుంటున్న చంద్రబాబు నంద్యాలలో నిర్వహించిన సభకు జనం రాక వెలవెలబోయిందన్నారు. దీనిని బట్టి ప్రజల్లో టీడీపీపై, చంద్రబాబు నాయకత్వంపై విశ్వాసం, నమ్మకం కోల్పోయారని తేటతెల్లం అయ్యిందన్నారు. నంద్యాలలో టీడిపి అభ్యర్థులను ప్రకటించే సాహసం చంద్రబాబు చేయలేదని చెప్పారు. టీడీపీలో ఉన్న నాయకులు మాత్రం మంచి వారని, పార్టీలో లేనివారు అవినీతిపరులు, దుర్మార్గులని చంద్రబాబునాయుడు విమర్శిస్తూ తన దిగజారుడు తనాన్ని, వ్యక్తిత్వాన్ని కోల్పోవడాన్ని ప్రజలు గ్రహించాలన్నారు. బొలేరో బ్యాచ్ తన ప్రక్కన పెట్టుకొని తమపై బురద జల్లడం, ఇసుక దందా చేస్తున్నారని, ఆరోపణలు చేయడం చంద్రబాబు స్థాయికి తగదన్నారు. నంద్యాల ప్రజలు శిల్పాకుటుంబాన్ని గత 20 సంవత్సరాలుగా ఆదరిస్తున్నారని, ఆశీర్వదిస్తున్నారని తెలిపారు. తమపై చేసిన ఆరోపణలు నిరూపించాలని ఛాలెంజ్ చేశారు. టీడీపీలో తన తండ్రి మాజీ మంత్రి శిల్పా మోహన్రెడ్డి ఉంటే మంచి వాడని, పార్టీలో లేకుంటే అవినీతిపరుడని విమర్శించడం ఎంత వరకు సమంజసమో చంద్రబాబు చెప్పాలన్నారు. కర్మ సిద్ధాంతంలో పాపాలు చేస్తే వచ్చే జన్మలో అనుభవించాలని చెబుతారని, అయితే చంద్రబాబు చేసిన పాపాలకు ఈ జన్మలోనే కర్మ అనుభవించక తప్పదన్నారు.



చంద్రబాబును కక్షకట్టి అరెస్ట్ చెయ్యలేదని, అన్ని ఆధారాలు, రుజువులతో చట్టం తనపని తాను చేసిందన్నారు. జగన్మోహన్రెడ్డి లక్షల కోట్లు స్కాం చేశారని ఆరోపించారని, ఇంత వరకు ఎవ్వరూ నిరూపించలేకపోయారన్నారు. చంద్రబాబు 371 కోట్ల రూపాయలు స్కిల్ డెవలప్మెంట్ స్కాంలో నిధులు మళ్లించడం నిజం కాదా అని ప్రశ్నించారు. చంద్రబాబు తాను నిప్పు అని చెప్పడం ఎంత వరకు కరెక్టో చెప్పాలన్నారు. నిప్పు నాయుడు ప్రజా ధనం స్వాహా చేశాడు కాబట్టే అరెస్ట్ చేశారన్నారు. ఈ అవినీతి చంద్రబాబు నాయుడిని చూసి ఆ పార్టీవారు సిగ్గుతో తలదించుకోవాలన్నారు. దొంగలు దొరికారని, ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. చంద్రబాబు నిజాయితీ పరుడైతే నిరూపించుకోవాలని ఛాలెంజ్ చేశారు. సీఐడీ అన్ని ఆధారాలతో చట్టపరిదిలో అరెస్ట్ చేశారని, ఇబ్బంది పెట్టలేదని, ఎవ్వరినీ ఇరికించలేదని ప్రజలు గ్రహించాలన్నారు. చంద్రబాబు తాను చేసిన తప్పును కప్పిపుచ్చుకోలేక, బుకాయించలేక చట్టానికి చిక్కాడన్నారు

# చంద్రబాబు అవినీతి నిజస్వరూపంబయట పడింది.

ఆంధ్ర ప్రగతి బనగానపల్లి సెప్టెంబర్ 9:
బనగానపల్లె పట్టణం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహం నందు బనగానపల్లె నియోజకవర్గం శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బనగానపల్లె నియోజకవర్గ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ విభజన అనంతరం ప్రజలందరూ 40 సంవత్సరాల ఇండస్ట్రీ అని చెప్పుకునే చంద్రబాబు నాయుడుకి పట్టం కట్టి అధికారం ఇస్తే అధికారం చేపట్టిన రెండు నెలలకే స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా అలాగే మరికొన్ని సంస్థల ద్వారా ఎన్నో లక్షల కోట్ల రూపాయల అవినీతి భాగవతానికి ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెర లేపడం జరిగిందని తెలిపారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించి ఏటా లక్షల ఉద్యోగాలు కల్పిస్తానని ఆనాటి నిరుద్యోగులకు భరోసా కల్పించిన నాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జర్మనీకి చెందిన సిమన్స్ సంస్థ ద్వారా 3,356 వేల కోట్ల రూపాయలతో బోగస్ ప్రాజెక్టు ఏర్పాటుకు శ్రీకారం చుట్టడం జరిగింది అని చెప్పారు. ఆ ప్రాజెక్టులో సిమెంట్




సంస్థ 90 శాతం వాటా పెట్టుబడి పెడితే పది శాతం వాటా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెట్టుబడి పెట్టడం జరుగుతుందని చెప్పారు. సిమన్స్ సంస్థ ఒక్క పైసా పెట్టుబడి పెట్టకపోయినప్పటికీ కూడా ఆంధ్రప్రదేశ్ వాటా 371 కోట్ల రూపాయలు 70 షెల్ కంపెనీల ద్వారా సూట్ కేస్ కంపెనీల ద్వారా హవాలా ద్వారా మళ్ళీ చంద్రబాబునాయుడుకే ఆ డబ్బు చేరినట్లు దర్యాప్తు సంస్థలు నిర్ధారణ చేసుకోవడం వెంటనే నోటీసులు పంపించడం జరిగిందని అయితే తను న్యాయస్థానాలను, అధికారులను సైతం మేనేజ్ చేసుకునే సత్తా తనకు ఉందని అహంకారంతో ఉన్నప్పటికీ కూడా చట్టం తన పని తాను చేసుకుంటూ నేడు సిఐడి చంద్రబాబునాయుడుని అరెస్టు చేయడం జరిగిందని చెప్పారు. నిజాయితీపరుడు అనే ముసుగులో ప్రజల ధనాన్ని అవినీతికి పాల్పడడం చంద్రబాబునాయుడుకే చెల్లిందని అలాంటి వ్యక్తినీ వెంటనే జైల్లో పెట్టాలని అది కూడా అండమాన్ బీహార్ లాంటి జల్లు పెట్టాల్సిన ఆవశ్యకత ఉందని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలిపారు

# మాజీ సీఎం చంద్రబాబు అరెస్టు అన్యాయం.-సిపిఐ



ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 09:
నంద్యాల పట్టణంలో జరిగిన బహిరంగ సభ ముగిసిన అనంతరం ఆర్కే ఫంక్షన్ హాల్ వద్ద విడిదిలో ఉన్న తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబునాయుడుగారిని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కక్షపూరితంగాపోలీస్ అధికార యంత్రాంగం ను అడ్డు పెట్టుకొని వందలాదిమంది పోలీసులతో చుట్టుముట్టి కనీసం ముందస్తు సమాచారం నోటీసులు ఇవ్వకుండా అక్రమంగా అమానుషంగా అరెస్టు చేయడాన్ని సిపిఐజిల్లా సమితి తీవ్రంగా ఖండిస్తున్నది అని సిపిఐ జిల్లా కార్యదర్శి. రంగనాయుడు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్ ఒకప్రకటన లో తెలిపారు. రాష్ట్రము లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అరాచక అక్రమ అరెస్టులతో ప్రజా వ్యతిరేక పాలన చేస్తున్న ప్రజలు చూస్తున్నారంటే రాబోయే ఎన్నికల్లోతగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. పట్టణంలో బహిరంగ సభ అనంతరం రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మరో ప్రాంతానికి తరలి వెళ్లేందుకు సిద్ధం చేస్తున్న సమయంలో టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు నాయుడుని ఎటువంటి ఆధారాలు నోటీసులలో ఎఫ్ఐఆర్లు పేర్లు లేకున్న ముందస్తు అరెస్టు చేయడాన్నిరాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నాయకుల గృహనిర్బంధాలను ప్రజాస్వామ్యవాదులు. రాజకీయ పార్టీల ఖండించాలని పై నాయకులుపిలుపు నిచ్చారు.



# చంద్రబాబు అరెస్టు వైసీపీ అరాచకాలకు పరాకాష్ట.

## - సిపిఐ కె నారాయణ

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 9:
మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టుపై సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ స్పందించారు. చంద్రబాబు అరెస్టు వైసీపీ అరాచకాలకు పరాకాష్ట అని అన్నారు. తిరుపతి: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టుపై సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ స్పందించారు. చంద్రబాబు అరెస్టు వైసీపీ అరాచకాలకు పరాకాష్ట అని అన్నారు. శనివారం ఉదయం తిరుపతిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 14 సంవత్సరాలు సీఎంగా పనిచేసిన వ్యక్తిని ఎటువంటి ఆధారాలు చూపించకుండా పోలీసులు అరెస్ట్ చేయ్యడం అనేది వైసీపీ దుర్మార్గపు పాలనకు అద్దం పడుతోందన్నారు. వైసీపీ హయాంలో రెండు రకాల పాలన సాగుతోందన్నారు. అందులో ఒకటి రివర్స్ టెండెరింగ్, రెండోది రివేంజ్ పాలన చేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రజాస్వామ్యాన్ని పక్కన పెట్టి పరిపాలన కొనసాగిస్తుండడం దుర్మార్గం అన్నారు. వైసీపీ ప్రభుత్వం కక్ష్య సాధింపు చర్యలలో భాగంగా చంద్రబాబును అరెస్ట్ చేయ్యడాన్ని సీపీఐ తీవ్రంగా ఖండిస్తుందని చెప్పుకొచ్చారు.



# ప్రజల కోసమే చంద్రబాబు పోరాటం.

-నారా భువనేశ్వరి

ఆంధ్ర ప్రగతి విజయవాడ సెప్టెంబర్ 9:
తెదేపా అధినేత చంద్రబాబు అరెస్టుపై ఆయన సతీమణి నారా భువనేశ్వరి స్పందించారు. విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్న అనంతరం మీడియాతో ఆమె మాట్లాడారు. "నా భర్తను రక్షించాలని, ఆయనకు మనోధైర్యం ఇవ్వాలని దుర్గమ్మను కోరా. చంద్రబాబు రాష్ట్ర ప్రజల బాగు కోసం పోరాటం చేస్తున్నారు. ఒక బిడ్డకు మనసు బాగాలేనప్పుడు తల్లిదండ్రుల వద్దకు వెళ్తారు. అందుకే నా బాధ చెప్పుకోవడానికే అమ్మవారి దగ్గరకు వచ్చా. చంద్రబాబు పోరాటం ప్రజల స్వేచ్ఛ కోసం. చేయి చేయి కలిపి ప్రజలంతా ఏకమవ్వాలి" అని నారా భువనేశ్వరి పిలుపునిచ్చారు. ఆమెతో పాటు కనకదుర్గమ్మను దర్శించుకున్న నందమూరి రామకృష్ణ మాట్లాడుతూ.. "అందరి ఆశీస్సులు మా కుటుంబానికి కావాలి. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. రాత్రికి రాత్రే చంద్రబాబును అరెస్టు చేయడం అన్యాయం. చంద్రబాబు తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం శ్రమిస్తున్నారు. ఏపీని వదిలేసి ముఖ్యమంత్రి విదేశాల్లో తిరుగుతున్నాడు. అది మన దౌర్భాగ్యం. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసి రాష్ట్రాన్ని నంబర్ వన్‌గా నిలుపుదాం" అని అన్నారు.

# చంద్రబాబు అరెస్ట్ దుర్మార్గం.

## -కనీసం నోటీసు కూడా ఇవ్వలేదు: పురందేశ్వరి

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 09:
తెదేపా అధినేత చంద్రబాబునాయుడు అరెస్టును భాజపా ఖండించింది. సరైన నోటీసు ఇవ్వకుండా ఆయన్ని అదుపులోకి తీసుకున్నారని పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షురాలు పురందేశ్వరి అన్నారు. తెదేపా అధినేత చంద్రబాబునాయుడు అరెస్టును భాజపా ఖండించింది. సరైన నోటీసు ఇవ్వకుండా ఆయన్ని అదుపులోకి తీసుకున్నారని పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షురాలు పురందేశ్వరి అన్నారు.



ఎఫ్ఐఆర్లో ఆయన పేరు కూడా పేర్కొనలేదని తెలిపారు. కనీసం ఆయన నుంచి వివరణ కూడా తీసుకోలేదన్నారు. అరెస్టు సమయంలో సరైన విధానాలూ పాటించలేదని పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి, తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడును పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. స్కిల్ డెవలప్మెంట్ కేసుకు సంబంధించి ఆయన అదుపులోకి తీసుకున్నట్లు సీఐడీ పోలీసులు తెలిపారు. వైద్యపరీక్షలు నిర్వహించి ఆయనను కాన్వాయ్లోనే ఎన్ఎస్‌ఓ భద్రతతో విజయవాడకు తరలిస్తామని పేర్కొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా ఉద్రిక్తత.. టీడీపీ నేతలు హౌస్ అరెస్టు..

ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా సెప్టెంబర్ 9:
ఏపీలో చంద్రబాబు నాయుడు ని అరెస్టు చేయడం సంచలనం రేపుతోంది. పోలీసులు రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ నేతలను హౌస్ అరెస్టులు చేశారు. చంద్రబాబు అరెస్టుతో ఎలాంటి ఉద్రిక్తతలు చోటుచేసుకోకుండా పోలీసులు ఈ విధంగా ముందస్తు చర్యలు చేపట్టారు. అలాగే ఎలాంటి అల్లర్లు జరగకుండా భారీగా పోలీసులు మోహరించారు. మరో వైపు చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ నారా లోకేష్ నిరసన వ్యక్తం చేశారు. కొనసీమ జిల్లా పొడలాడ శుభం గార్డెన్ దగ్గర లోకేష్ నిరసనకు దిగారు. ఏకంగా కింద కూర్చోనే ఆయన ఆందోలన తెలిపారు. ఏపీలో చంద్రబాబు నాయుడ్ ని అరెస్టు చేయడం సంచలనం రేపుతోంది. పోలీసులు రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ నేతలను హౌస్ అరెస్టులు చేశారు. చంద్రబాబు అరెస్టుతో ఎలాంటి ఉద్రిక్తతలు చోటుచేసుకోకుండా పోలీసులు ఈ విధంగా ముందస్తు చర్యలు చేపట్టారు. అలాగే ఎలాంటి అల్లర్లు జరగకుండా భారీగా పోలీసులు మోహరించారు. మరో వైపు చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ నారా లోకేష్ నిరసన వ్యక్తం చేశారు. కొనసీమ జిల్లా పొడలాడ శుభం గార్డెన్ దగ్గర లోకేష్ నిరసనకు దిగారు. ఏకంగా కింద కూర్చోనే ఆయన ఆందోలన తెలిపారు. అయితే ఆ శుభం గార్డెన్ పరిసరాల్లో కూడా పోలీసులు భారీగా మోహరించారు. ఈ క్రమంలోనే రాజోలు సీఐ గోవిందరాజు, లోకేష్ మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఎలా అడ్డుకుంటారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే నా వెంట నాయకులు ఎవరూ రావడం లేదని.. కేవలం కుటుంబ సభ్యుడిగా మాత్రమే ఒక్కడిగా వెళ్తున్నానని అన్నారు.
నన్ను అడ్డుకునే హక్కు మీకు ఎవరు ఇచ్చారంటూ ప్రశ్నించారు. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా క్యాంప్ సైట్ వద్ద తన బస్సు ముదే లోకేష్ కూర్చొని ఆందోళన తెలిపారు. మరోవైపు మీడియాను కూడా లోకేష్ బస చేసినటువంటి ప్రాంతానికి రానీయకుండా పోలీసులు ఆంక్షలు విధించారు. ఇదిలా



ఉండగా.. శనివారం తెల్లవారుజామున స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబును ఏపీ సీఐడీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే అరెస్టు సమయంలో చంద్రబాబు నాయుడితో సహా ఆయన లాయర్లు, సీఐడీ అధికారుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఎఎఫ్ఆర్ నమోదు చేయలేదని.. స్కిల్ డెవలెప్‌మెంట్ స్కామ్‌లో నా పేరు ఎక్కడ ఉందో చూపించాలని చంద్రబాబు నాయుడు అధికారుల్ని అడిగారు. ఎలాంటి ఆధారాలు లేకుండా ఎలా అరెస్టు చేస్తారంటూ ప్రశ్నించారు.
ఒకవేళ ఆధారాలు ఉంటే ఉరి తీయండని వ్యాఖ్యానించారు. మరోవైపు చంద్రబాబు విజయవాడ వెళ్లేలోపు రిమాండ్ రిపోర్డ్ అందిస్తామని.. అన్ని విషయాలు కూడా ఈ రిమాండ్ రిపోర్టులో వస్తాయని.. ఏపీ సీఐడీ అధికారులు చెప్పారు. అయితే నాన్ బెయిలబుల్ కేసు పెట్టాపరని.. సంబంధం లేని సెక్షన్లు నమోదు చేశారని.. అరెస్టుకు ముందు అన్ని వివరాలు చెప్పాలని చంద్రబాబు నాయుడు లాయర్లు పట్టుబట్టారు. అయితే చంద్రబాబు పాత్ర ఉన్నట్లు హైకోర్టుకు చెప్పామని సీఐడీ పోలీసులు తెలిపారు. మరోవైపు నా హక్కుల్ని ఉల్లంఘిస్తున్నారని.. నన్ను ఎందుకు రిమాండ్ చేస్తున్నారో చెప్పాలని చంద్రబాబు నాయుడు అన్నారు. మాకు అరెస్టు చేసిన తర్వాత 24 గంటల వరకు సమయం ఉందని.. చంద్రబాబుని ప్రశ్నించిన తర్వాత పూర్తి రిమాండ్ రిపోర్టు ఇస్తామని సీఐడీ అధికారులు తెలిపారు.ఒకవేళ ఆధారాలు ఉంటే ఉరి తీయండని వ్యాఖ్యానించారు. మరోవైపు చంద్రబాబు విజయవాడ వెళ్లేలోపు రిమాండ్ రిపోర్డ్ అందిస్తామని.. అన్ని విషయాలు కూడా ఈ రిమాండ్ రిపోర్టులో వస్తాయని.. ఏపీ సీఐడీ అధికారులు చెప్పారు. అయితే నాన్ బెయిలబుల్ కేసు పెట్టాపరని.. సంబంధం లేని సెక్షన్లు నమోదు చేశారని.. అరెస్టుకు ముందు



అన్ని వివరాలు చెప్పాలని చంద్రబాబు నాయుడు లాయర్లు పట్టుబట్టారు. అయితే చంద్రబాబు పాత్ర ఉన్నట్లు హైకోర్టుకు చెప్పామని సీఐడీ పోలీసులు తెలిపారు. మరోవైపు నా హక్కుల్ని ఉల్లంఘిస్తున్నారని.. నన్ను ఎందుకు రిమాండ్ చేస్తున్నారో చెప్పాలని చంద్రబాబు నాయుడు అన్నారు. మాకు అరెస్టు చేసిన తర్వాత 24 గంటల వరకు సమయం ఉందని.. చంద్రబాబుని ప్రశ్నించిన తర్వాత పూర్తి రిమాండ్ రిపోర్టు ఇస్తామని సీఐడీ అధికారులు తెలిపారు.

## చంద్రబాబుకు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకే అక్రమ కేసులు

**- మాజీ మంత్రి ఫరూక్, టిడిపి జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్**

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 9:
చంద్రబాబుకు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకే ఆయనపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని మాజీ మంత్రి ఫరూక్, టిడిపి జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ ఆరోపించారు. నంద్యాల పట్టణంలోని ఖలీల్ టాకీస్ ఆవరణలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాలలో బాబు సభ సక్సెస్ అయిందని, దీన్ని చూసి ఓర్వలేకనే చంద్రబాబుపై తప్పుడు కేసులు బనాయించారని ఆరోపించారు. నంద్యాలలో అభివృద్ధి చేసింది చంద్రబాబే అని, రోడ్ల వెడల్పు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. అర్ధరాత్రి సమయంలో పోలీసు బలగాలతో వచ్చి అరెస్టు చేయడం ఏంటని ప్రశ్నించారు. టిడిపి నాయకులను, కార్యకర్తలను తరిమికొట్టారని, మహిళలని కూడా చూడకుండా వారిని కూడా అక్కడి నుంచి పంపించే వేశారన్నారు.
టిడిపి జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ మాట్లాడుతూచంద్రబాబు పర్యటనలను అడ్డుకునేందుకే అక్రమ కేసులతో అరెస్టు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో జగన్ రెడ్డి రాజ్యాంగం నడుస్తుందన్నారు. గతంలో సీబీఐ అధికారులు అవినాష్ రెడ్డిని అరెస్ట్ చేసేందుకు వస్తే పోలీసులు దగ్గరుండి వారిని అరెస్టు కాకుండా




కాపాడారని, అవినాష్ రెడ్డికి ఒక న్యాయం, చంద్రబాబుకు ఒక న్యాయమా అంటూ ప్రశ్నించారు. టిడిపి నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ మాంద్ర శివానందరెడ్డి మాట్లాడుతూ ఉదయం 6 గంటల సమయంలో సిబిసిఐడి వాళ్లు తప్పుడు కేసులతో 14 ఏళ్ల సీఎంగా చేసిన వ్యక్తిని అరెస్టు చేయడం దారుణమన్నారు. జగన్ క్రిమినల్ మైండ్ కు ఇది నిదర్శనమని, వ్యవస్థలను వాడుకోవడంలో జగన్ కు మించిన వారు లేరన్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ప్రముఖ న్యాయవాది వి. రామచంద్రరావు మాట్లాడుతూ మూడు సంవత్సరాల క్రితం అభియోగాలు నమోదు చేసిన కేసులో నేరారోపణ లేకుండా, ఎటువంటి ప్రాథమిక సాక్షాదారులు చూపించకుండా చంద్రబాబును అరెస్టు చేయడం సబబు కాదన్నారు. ఒక మాజీ ముఖ్యమంత్రిని అర్ధరాత్రి సమయంలో పెద్ద ఎత్తున పోలీసు బలగాలతో మొహరించి అరెస్టు చేయడం తగదని, ఇది కేవలం రాజకీయ కక్ష సాధింపన్నారు. నంద్యాలలో చంద్రబాబును అరెస్ట్ చేయడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ప్రజలు, మేధావులు ఆలోచించి జగన్ లాంటి వ్యక్తిని ఓట్లు వేయకూడదని, బాబు లాంటి నాయకుడిని ఎన్నుకోవాలన్నారు.ఈ సమావేశంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, నాయకులు పాల్గొన్నారు

## గవర్నర్ అనుమతి లేకుండా చంద్రబాబును అరెస్టు చేయడం చట్టవిరుద్ధం:

**- సీబీఐ మాజీ డైరెక్టర్**

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 9:



తెదేపా అధినేత చంద్రబాబు అరెస్టు అక్రమం, చట్ట విరుద్ధమని సీబీఐ మాజీ డైరెక్టర్ ఎం.నాగేశ్వరరావు ఆరోపించారు. గవర్నర్ అనుమతి లేకుండా చంద్రబాబును అరెస్టు చేయడం, దర్యాప్తు చేపట్టడం చట్టవిరుద్ధమని చెప్పారు..అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17ఎ(సి) ప్రకారం గవర్నర్ అనుమతి తప్పనిసరని వెల్లడించారు. ఈ విషయంలో స్పష్టత కరవైందన్నారు. ఒకవేళ గవర్నర్ అనుమతి తీసుకుని ఉంటే.. ఆ పత్రాలు చూపించాల్సి ఉంటుందని నాగేశ్వరరావు తెలిపారు. గవర్నర్ అనుమతి లేకపోతే దర్యాప్తు చెల్లుబాటు కాదని స్పష్టం చేశారు. గవర్నర్ అనుమతి లేకుండా అదుపులోకి తీసుకుంటే.. అక్రమ నిర్బంధం అవుతుందని తెలిపారు. ఆ చర్యకు పాల్పడిన పోలీసు అధికారులపై చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## హనుమాన్ ఆలయ నిర్మాణానికి విరాళం అందించిన గాడిఖాన ఆదిత్య



మునిపల్లి) : మండల పరిధిలోని చిన్నచెల్మెడ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ ఆలయానికి అ దే గ్రామానికి చెందిన గాడిఖాన ఆదిత్య తన వంతుగా రూ. 1లక్ష 50వేలను కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హనుమాన్ ఆలయ నిర్మాణం చేపట్టేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాలకృష్ణయ్య, వీరన్న, పండరి, రాచన్న, భాస్కర్, సంగన్న, మల్లికార్జున్ పాల్గొన్నారు.

## గొల్ల కురుమల అభివృద్దే కెసిఆర్ లక్ష్యం

**- గ్రామ సర్పంచ్ పద్మ నరసింహారెడ్డి.**

ఆందోల్)
సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం పరిధిలోని కోడేకల్ గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ మరియు గ్రామ సర్పంచ్ పద్మ నరసింహ రెడ్డి చేతుల మీదుగా గొర్రె కాపరులకు 12 యూనిట్ల గొర్రెల పంపిణీ చేయడం జరిగింది. ఇంతకుముందు పరిపాలించిన ఏ ప్రభుత్వం చేయలేని అభివృద్ధి పనులను కేసీఆర్ ప్రభుత్వం చేస్తుందని గొర్రె కురుమలకు ప్రత్యేకంగా గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి వారి అభివృద్ధి కొరకై కేసీఆర్ గారు ఈ గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని గ్రామ సర్పంచ్ గారు అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఈ రోజు చీకటి రోజు.

**-టిడిపి నాయకులు తులసి రెడ్డి**

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 9:
చంద్రబాబునాయుడు అరెస్ట్ చట్ట విరుద్ధం, రాజ్యాంగ స్ఫూర్తికి, ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం. అసలు మనం ప్రజాస్వామ్య దేశంలో ఉన్నామా? అటవీక రాజ్యంలో ఉన్నామా ? అర్థం కాని పరిస్థితి నేడు దాపురించిందని ఆవేదన చెందారు.
జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ఇన్చార్జి లను మాజీ ఎమ్మెల్యేలను టీడిపి కార్యకర్తలని అక్రమ అరెస్టులు చేయడం చాలా దుర్మార్గమైనది
వైసీపీ నాయకులకు రాబోయే రోజుల్లో రాజకీయ భవిష్యత్తు ఉండదనే భయంతోనే ఈలాంటి నిసిగ్గుకరమైన చర్యలకు పాల్పడడం క్షమించరానిదన్నారు.
ఏ.పీ లో ఈరోజు చీకటి రోజు అని... రానున్న ఎన్నికల్లో టిడిపి విజయం సాధిస్తుందని కక్ష సాధింపు చర్యలతో,కుట్రపూరితంగా అక్కస్సుతోనే చంద్రబాబునాయుడును
అక్రమంగా అరెస్టు చేశారని
సీనియర్ న్యాయవాది తులసిరెడ్డి అన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడుని పోలీసులు అరెస్టు చేయడంపై ఆయన విలేకరులతో మాట్లాడుతూ.పోలీసుల తీరు ప్రవర్తించిన వ్యవహారం ప్రభుత్వ ఆదేశాలు మేరకు ఈలాంటి చర్యలకు పాల్పడ్డారు. అతి ఉత్సాహం చూపించారు. కాని అర్ధరాత్రి దాటిన వేళ అరెస్టుకు రావడం సిగ్గు చేటన్నారు. జగన్ మోచేతి నీళ్లు తాగుతున్న అధికారులు ఈ విషయంలో సిగ్గుపడాల్సిన అవసరం ఉందన్నారు. జాతీయ స్థాయిలో మచ్చలేని నేత చంద్రబాబు అన్నారు. తాను జైలుకు వెళ్లి వచ్చాడు కాబట్టి అందరు జైలుకు వెళ్లాలని జగన్ కుట్ర అని ఆయన అన్నారు. అమరావతి పై ఎన్నో కేసులు పెట్టారు. ఇప్పుడు స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో కొండను తవ్వి ఎలుక తోక కూడా పీకలేరని, టిడిపి కు వస్తున్న ప్రజాదరణ చూసి జగన్ కు వణుకు పుడుతుందని ఆయన అన్నారు. సైకో జగన్?కు పిచ్చి ముదిరిందని, ఎన్ని తప్పుడు కేసులు పెట్టినా బాబు వెంట్రుక కూడా పీకలేరని ఆయన అన్నారు. ఈ ఎలక్ట్రానిక్ మీడియాతో ఆయనతోపాటు న్యాయవాది డా.జి బాలస్వామి, ఎస్.కె చాంద్ బాషా, అల్వార్ గౌరీనాథ్, రామకృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

